క్లుప్తంగా

ఘనంగా బోనాల ఉత్సవం



గుత్తిలో రేణుకా ఎల్లమ్మ ఉత్సవ విగ్రహాన్ని ఊరేగిస్తున్న భక్తులు

గుత్తి: పట్టణంలోని కోట వీధిలో వెలిసిన రేణుకా ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం ఘనంగా బోనాల ఉత్సవాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం పట్టణంలో రేణుకా ఎల్లమ్మ ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించారు.

పెద్దవడుగూరు : మండల కేంద్రంలో మంగళవారం కుంటిమ్మతల్లి బోనాల మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా భక్తులు బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మవారికి సమర్పించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ



మొక్క నాటుతున్న దృశ్యం

గుత్తి: మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ సాధ్యమని సీనియర్ సివిల్ జడ్జి టి. హరిత పేర్కొన్నారు. పట్టణంలోని స్పెషల్ సబ్ జైలు, కోర్టు ఆవరణలో మంగళవారం మండల న్యాయ సేవా సమితి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని జడ్జి పిలుపునిచ్చారు. జైలు సూపరింటెండెంట్ మహేశ్వరుడు, సబ్ రిజిస్ట్రార్ గురునాథం, డాక్టర్ ఎల్లప్ప, ప్యానల్ అడ్వొకేట్లు గంగాధర్ కుమార్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

టెన్త్ టాపర్లకు నగదు అందజేత

పెద్దపప్పూరు: చీమలవాగుపల్లి జెడ్పీ పాఠశాలలో మంగళవారం టెన్త్ టాపర్లు రక్షితకు రూ.8 వేలు, చాంద్‌బీకి రూ.6 వేల నగదును పెన్షనర్ల సంఘం నాయకులు అందజేశారు. సంఘం సభ్యులు వీరారెడ్డి, కుల్లాయిరెడ్డి, అశ్వత్థరెడ్డి, పుల్లారెడ్డి, రమణ, హెచ్‌ఎం సుబ్రమణ్యం పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి



మృతుడు మునీశ్వర్

యల్లనూరు: విద్యుత్ షాక్‌కు గురై ఓ యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన మేరకు... యల్లనూరు నివాసి కటిక మునీశ్వర్ (34) స్థానిక కేజీబీవీ వద్ద ఉన్న బొరుగుల బట్టీలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం ఉదయం బట్టీలో పనిలో నిమగ్నమైన సమయంలో విద్యుత్ తీగలు తగిలి షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఎస్‌ఐ రామకృష్ణ అక్కడకు చేరుకుని పరిశీలించి, కేసు నమోదు చేశారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

జూటూరులో చోరీ

పెద్దపప్పూరు: జూటూరులో సోమవారం రాత్రి చోరీ జరిగింది. పోలీసుల వివరాల మేరకు.. గ్రామానికి చెందిన శాంతకుమారి ఇంటిలో గుర్తుతెలియని దుండగులు చొరబడి బీరువాను పగలగొట్టి అందులోని రూ.10వేల నగదుతో పాటు మూడు తులాల బంగారు నగదు ఎత్తుకెళ్లారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ ఖాజాహుస్సేన్ తెలిపారు.

నవరత్నాలతో వెలుగులు



మహిళతో మాట్లాడుతున్న కేతిరెడ్డి హర్ష

తాడిపత్రి అర్బన్: నవరత్నాలతోనే పేదల జీవితాల్లో వెలుగు నిండాయని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం 35వ వార్డులో ఆయన ఇంటింటికీ తిరిగి స్థానికులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు ఆయన దృష్టికి పలు సమస్యలు తీసుకురాగా వెంటనే పరిష్కరించాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. కౌన్సిలర్ రాఘవేంద్ర, రంగనాథ్‌రెడ్డి, నాయకులు నాగభూషణం, బాబా, లక్ష్మీరంగయ్య, రాజారెడ్డి, పేరం ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

పామిడమ్మకు హారతి

పామిడి: స్థానిక పామిడమ్మ ఆలయంలో మంగళవారం పామిడమ్మ హారతిని వైభవంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి అభిషేక, అర్చనల అనంతరం ఆకుపూజ కట్టారు. ఈసందర్భంగా పామిడమ్మకు భావసార క్షత్రియులు హారతులు ఇచ్చారు. ఏడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ ఎం లిఖిత, మాజీ చైర్మన్ ఎం వీరాంజనేయులు ప్రత్యేక పూజలు చేయించారు.

పవన్‌కళ్యాణ్ సమాజానికి పట్టిన చీడపురుగు



గుంతకల్లులో పవన్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న వలంటీర్లు



తాడిపత్రిలో పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న వలంటీర్లు



శింగనమలలో పవన్‌కళ్యాణ్ దిష్టిబొమ్మను ఊరేగిస్తున్న వలంటీర్లు

గుంతకల్లుటౌన్: 'ప్యాకేజీ స్టార్ పవన్‌కళ్యాణ్ సంస్కారహీనుడు. అతడు సమాజానికి పట్టిన చీడపురుగు. ఇలాంటి వారిని ఆదిలోనే చిదిమేయకపోతే ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తాయి' అని వలంటీర్లు సువర్చల, కళ్యాణ్, సాయి, అజయ్ పేర్కొన్నారు. వలంటీర్ల పట్ల జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళవారం సాయంత్రం గుంతకల్లులో పట్టణ, మండలానికి చెందిన వలంటీర్లు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం పొట్టిశ్రీరాములు సర్కిల్ పవన్‌కళ్యాణ్ దిష్టిబొమ్మను చెప్పులతో కొడుతూ దహనం చేశారు. వలంటీర్లతో పాటు సచివాలయాల కన్వీనర్లు జింకల రామాంజనేయులు, ఖలీల్, గోవింద్‌నాయక్, కౌన్సిలర్లు నాగరత్నమ్మ, కుమారి, సుధాకర్, పలువురు వార్డు ఇన్‌చార్జ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

గార్లదిన్నె: తమపై జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసిస్తూ వలంటీర్లు మంగళ వారం కల్లూరులో వలంటీర్లు పంచాయతీ కార్యాలయం నుంచి వైఎస్సార్ విగ్రహం వరకు ర్యాలీ చేశారు. అనంతరం సంజీవరెడ్డి సర్కిల్ వద్ద పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. వలంటీర్లు సాయినాథ్‌రెడ్డి, శ్రీనివాసులు, ఉమాదేవి, ఆంజి, విశాలాక్షి, రాజు, ఆదాము, పేర్సి, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి: వలంటీర్లపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం వలంటీర్లు ఆర్‌అండ్‌బీ బంగ్లా వద్ద నుంచి రాయల్ సర్కిల్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం గాంధీ సర్కిల్ వద్ద పవన్ కళ్యాణ్ చిత్రపటాలను దహనం చేశారు. పవన్‌కళ్యాణ్ వెంటనే భేషరతుగా తమకు క్షమాపణ చెప్పాలని వలంటీర్లు డిమాండ్ చేశారు.

యాడికి: వలంటీర్లపై ప్యాకేజీ మత్తులో అనుచిత వ్యాఖ్యలు చేసిన జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్‌పై కేసు నమోదు చేయాలని జేసీఎస్ ఇంచార్జి కన్వీనర్ శివప్రసాద్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో సచివాలయాల కన్వీనర్లు, గ్రామ వలంటీర్లతో తహసీల్దార్ కార్యాలయం నుంచి గాంధీజీ సర్కిల్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. సచివాలయాల కన్వీనర్లు బాషా, బాలిరెడ్డి, అరుణ్, వార్డు మెంబర్ తిరుపతి, వలంటీర్లు పాల్గొన్నారు.

తాడిపత్రి అర్బన్: తమపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పవన్‌కళ్యాణ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని వలంటీర్లు డిమాండ్ చేశారు. మంగళవారం పాత మున్సిపల్ కార్యాలయం నుంచి మహాత్మా గాంధీ సర్కిల్ వరకు పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మతో ర్యాలీ నిర్వహించారు. మహాత్మా గాంధీ సర్కిల్ వద్ద దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ విద్యార్థి విభాగం పట్టణాధ్యక్షుడు మనోజ్, మహిళా నేత నాగూర్ షరీఫ్ యాదవ్, వలంటీర్లు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం: వలంటీర్ల వ్యవస్థపై జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీకేఎస్‌లో వలంటీర్లు వైఎస్సార్ సీపీ నాయకులతో కలసి సొసైటీ కార్యాలయం నుంచి అనంతపురం తాడిపత్రి రహదారిపైకి పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అక్కడ రహదారిపై మానవ హారం నిర్వహించారు. దిష్టిబొమ్మను మహిళా వలెంటీర్లు చెప్పులతో కొడుతూ దహనం చేశారు. ఎంపీపీ సునీత, జెడ్పీటీసీ భాస్కర్, మేజర్ పంచాయతీ సర్పంచ్ పార్వతి, నాయకులు ఆలూరి రమణారెడ్డి, మండల కన్వీనర్ నరేష్, ఎంపీటీసీ వెంకటలక్ష్మి, పూల నారాయణ స్వామి, చికెన్ నారాయణస్వామి, కొండమ్మ, ముత్యాలశీన, జేసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, చేపల రమణ, శ్రీనివాసరెడ్డి, సాకే లక్ష్మినారాయణ, పురుషోత్తం, కొండన్న, సాయి, వలంటీర్లు పాల్గొన్నారు.

శింగనమల: పేద ప్రజల కోసం గౌరవవేతనంతో పని చేస్తున్న వలంటీర్లను గురించి అనుచిత వ్యాఖ్యాలు చేసిన జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ క్షమాపణ చెప్పాలని ఎంపీపీ యోగేశ్వరి డిమాండ్ చేశారు. మంగళవారం శింగనమలలో వలంటీర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు రామాలయం నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు , పవన్‌కళ్యాణ్ దిష్టి బొమ్మను ఊరేగించి దహనం చేశారు. వైఎస్సార్‌సీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఎస్‌వి నారాయణ, గాండ్ల కార్పొరేషన్ డైరెక్టర్ నరసయ్య, నాయకులు చెన్నకేశవులు, వైఎస్సార్‌సీపీ ఎస్టీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ నాయక్, వలంటీర్లు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు: జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ వలంటీర్ల గురించి తప్పుగా మాట్లాడటం సిగ్గుచేటని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎద్దుల శరభారెడ్డి, అనంతపురం పార్లమెంట్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి, ప్రకాష్‌రెడ్డి, లక్ష్మంపల్లి బాబు, హరికృష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మంగళవారం వలంటీర్లు ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక గాంధీసర్కిల్‌లో పవన్‌కళ్యాణ్ ఫ్లెక్సీ మహిళా వలంటీర్లు చెప్పుతో కొట్టి దహనం చేశారు. అనంతరం పవన్‌కళ్యాణ్‌పై కేసు నమోదు చేయాలని పోలీసులకు వినతిపత్రం అందజేశారు.

పామిడి: వలంటీపై అనుచిత వాఖ్యలు చేసిన జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌కు వ్యతిరేకంగా మంగళవారం గుత్తి బీసీసీ రోడ్డుపై ఎద్దులపల్లిరోడ్డులోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సర్కిల్ వరకూ ర్యాలీ చేపట్టారు. పవన్‌కళ్యాణ్ చిత్రంతో కూడిన కరపత్రాలను దహనం చేశారు. వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూధన్‌రెడ్డి, నాయకులు జోజోడే కుమార్, ఆర్‌సీ వెంకట్రామిరెడ్డి, పట్టణ, రూరల్ సచివాలయాల కన్వీనర్లు బీ ఆసిఫ్, ఎన్‌ఆర్ కుమార్‌రెడ్డి, తంబళ్లపల్లి వెంకట్రామిరెడ్డి, నక్కా ఓబులేసు, బషీర్, శివ, గోపాల్‌నాయక్ వలంటీర్లు పాల్గొన్నారు.

వలంటీర్ మందులు ఇచ్చింది



కరోనా సమయంలో నాకు విపరీతంగా జ్వరం వచ్చింది. అందరూ కరోనా వచ్చిందని భయపెట్టారు. మా కుటుంబ సభ్యులు కూడా దగ్గరకు రావడానికి జంకారు. అయితే మా వార్డు వలంటీర్ రోహిణి ఎంతో ధైర్యంగా మా ఇంటికి వచ్చి నాకు ఉచితంగా మందులు ఇచ్చింది. రోహిణి మాత్రమే కాదు అందరూ వలంటీర్లు కరోనా సమయంలో ప్రజలకు ఇతోధికంగా సేవలు అందించారు.

–దాదా ఖలందర్, అమృత్ సినిమా మేనేజర్, గుత్తి

బడి బయటి పిల్లలను గుర్తించండి

గుత్తి రూరల్: బడి బయట ఉన్న పిల్లలను గుర్తించాలని ఎంపీడీఓ చిత్రా శ్రీనివాసులు, ఎంఈఓ రవి నాయక్ సూచించారు. మంగళవారం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ చిత్రా శ్రీనివాసులు మాట్లాడుతూ బడి బయట పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించాలన్నారు. కార్యదర్శులు ప్రవీణ్, ధనలక్ష్మి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఘనంగా జనాభా దినోత్సవం

గుత్తి: ప్రభుత్వాసుపత్రిలో పీపీ యూనిట్ మెడికల్ ఆఫీసర్ విష్ణుమూర్తి ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణుమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జనాభా నియంత్రణ పాటించాలన్నారు. బిడ్డకు బిడ్డకు కనీసం మూడేళ్ల గ్యాప్ ఉండాలన్నారు. ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది, హెల్త్ సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

యాడికి: ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో వైద్యాధికారులు పరమేశ్వర్, శ్రీరామ్ కుమార్ మంగళవారం సిబ్బందితో పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. సీహెచ్‌ఓ జుబేదా, ఎంపీహెచ్‌ఈఓ శ్రీనివాసులు, ఈరన్న, పీహెచ్‌ఎన్ వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

గార్లదిన్నె: ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా మంగళవారం ప్రాథమిక ఆరోగ్య వైద్య సిబ్బంది పీహెచ్‌సీ నుంచి బస్టాండ్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. పీహెచ్‌సీ డాక్టర్లు గౌతమి, దిలీప్‌కుమార్, పీహెచ్‌ఎన్ అరుణకుమారి, సూపర్‌వైజర్లు ఇందిరమ్మ, విశ్వనాథ్‌రావ్ పాల్గొన్నారు.

బావిలో పడి బాలుడి మృతి



జయరామ్ (ఫైల్)

గుత్తి: బావిలో పడి ఓ బాలుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన మేరకు... కర్ణాటకలోని గదక్‌కు చెందిన రామచంద్రప్ప, పుష్పావతి దంపతుల కుమారుడు జయరామ్ (7) గుత్తిలోని కోట వీధిలో అవ్వ వరలక్ష్మి, తాత నాగప్ప వద్ద ఉంటూ చదువుకుంటున్నాడు. సోమవారం సాయంత్రం ఆడుకునేందుకు వెళ్లిన జయరామ్ ఇంటికి రాలేదు. మంగళవారం ఉదయం కోటలోని బెణకల బావిలో జయరామ్ మృతదేహం తేలింది. ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రామకృష్ణారెడ్డి తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం



ధ్రువపత్రాన్ని అందజేస్తున్న ఎంపీపీ విశాలాక్షి

గుత్తి రూరల్: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన 'జగనన్న సురక్ష' కార్యక్రమం ప్రజలకు రక్ష అని ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి, గుత్తి మండల నోడల్ అధికారి విజయ లక్ష్మి పేర్కొన్నారు. వన్నేదొడ్డి గ్రామ సచివాలయంలో బేడల లక్ష్మిదేవి అధ్యక్షతన మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 398 మందికి ధ్రుపత్రాలను అంద జేశారు. ఈఓఆర్డీ శివాజీ రెడ్డి, ధర్మాపురం సర్పంచ్ మక్కెల చంద్ర పాల్గొన్నారు.

గుంతకల్లు రూరల్: ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని మండల స్పెషలాఫీసర్ మధుసూదన్‌రావు, ఎంపీడీవో వెంకటరమణప్ప పేర్కొన్నారు. మంగళవారం దోసలుడుకి, వెంకటాంపల్లి గ్రామాల్లో అధికారులు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. 1,081 మందికి ధ్రుపత్రాలను పంపిణీ చేశారు.

గుత్తి: మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు సచివాలయంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, కమిషనర్ శ్రీనివాసులు, వైస్ చైర్‌పర్సన్లు బిందె వరలక్ష్మి, కౌన్సిలర్లు అరవింద బాబు,ఖాజా ఖాన్, నజీర్, వరదరాజులు 521 మందికి సర్టిఫికెట్లు అందజేశారు., వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి గురుప్రసాద్ యాదవ్, నేతలు మధుసూదన్‌రెడ్డి, సీపీ సుబ్బయ్య, నిర్మలారెడ్డి, జీఎం బాషా, సీనియర్ నాయకులు సల్మాన్ రాజ్, రంగారెడ్డి, జాబీర్, శేషు, సువర్ణ, శివ, శ్రీనివాసులు, పట్టణ సచివాలయ కన్వీనర్ రంగస్వామి పాల్గొన్నారు.

యల్లనూరు: యల్లనూరు–1 సచివాలయంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మండల స్పెషలాఫీసరు ఫిరోజ్‌ఖాన్, ఎంపీపీ గంగాదేవి, జెడ్పీటీసీ భోగతి ప్రతాప్‌రెడ్డి 162 మందికి ధ్రువపత్రాలు అందజేశారు. సర్పంచ్ ఓబులమ్మ, తహసీల్దారు సుమతి, ఎంపీడీఓ వీరరాజు, ఎంఈఓ చంద్రశేఖర్, నాయకుడు కల్లూరు ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

గార్లదిన్నె: కొప్పలకొండ, కోటంక గ్రామ సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ వెంకటనారాయణ 140 మందికి సర్టిఫికెట్లు అందజేశారు. తహసీల్దార్ ఉషారాణి, ఎంపీడీఓ తేజోత్స్న, డీటీ ధనలక్ష్మి, ఈఓఆర్డీ వెంకటలక్ష్మి, నాయకులు పుల్లారెడ్డి, రామాంజనేయులు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు: అప్పేచర్లలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నాగభూషణ, ఎంపీడీఓ కుళ్లాయిస్వామి 406 మందికి సర్టిఫికెట్లు అందించారు. సచివాలయ మండల కన్వీనర్ వేణుగోపాల్, సచివాలయ కన్వీనర్ కవిత, శేఖర్‌రెడ్డి, గోవర్ధన్‌యాదవ్, నాయకులు వీరేపల్లి ప్రతాప్, భాస్కర్‌రెడ్డి, క్రిష్టిపాడు సింగిల్ విండో అధ్యక్షుడు గరుడశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

శింగనమల: ఈస్ట్ నరసాపురంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. డీసీఎంఎస్ డైరెక్టర్ శ్రీరామిరెడ్డి,ఎంపీపీ యోగేశ్వరి, సర్పంచ్ గోపాలురెడ్డి, తహసీల్దార్ ఈశ్వరమ్మ, ఎంపీడీఓ నిర్మలాకుమారి, ఎంపీటీసీ చిన్నబయ్యన్న, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఎస్‌వి నారాయణ, గాండ్ల కార్పొరేషన్ డైరెక్టర్ నరసయ్య, పంచాయతీ కార్యదర్శి నర్మద పాల్గొన్నారు.

యాడికి: కోనుప్పలపాడులో తహసీల్దార్, నిట్టూరులో ఎంపీడీఓ లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కోనుప్పలపాడులో 633, నిట్టూరులో 391 సర్టిఫికెట్లను అందజేశారు. ఎంపీటీసీ గోవిందమ్మ, ఈఓఆర్డీ వెంకటేశ్వర్లు, డీటీ బాలమ్మ పాల్గొన్నారు.

పెద్దపప్పూరు: మండల కేంద్రంలోని సచివాలయం –1లో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా 160 మందికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఎంపీడీఓ రామకృష్ణ, తహసీల్దార్ లక్ష్మీనాయక్, ఈఓఆర్డీ కమలాబాయి, సర్పంచు ఓబులమ్మ పాల్గొన్నారు.

పుట్లూరు: శనగలగూడూరు, తక్కళ్లపల్లి సచివాలయాల్లో మంగళవారం జగనన్న సురక్ష నిర్వహించారు. ఎంపీడీఓ యోగానందరెడ్డి,మండల ప్రత్యేక అధికారి ఓబుళమ్మ ధ్రువపత్రాలు అందించారు. డీటీ మల్లేష్, ఈఓఆర్డీ ఆనంద్‌ప్రసాద్ పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం: స్థానిక సచివాలయం –4లోని సర్పంచ్ పార్వతి అధ్యక్షతన మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. 164 మందికి సర్టిఫికెట్లు అందజేశారు. దండువారిపల్లిలో 178 మందికి ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. ఎంపీపీ సునీత, జెడ్పీటీసీ భాస్కర్, ఆలూరి రమణారెడ్డి, తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీఓ విజయ భాస్కర్, డీటీ ప్రతాప్‌రెడ్డి, ఈఓఆర్డీ దామోదరమ్మ, ఎంపీటీసీలు కాలువ వెంకటలక్ష్మి, శిరీజ, జేసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి పాల్గొన్నారు.

నార్పల: నార్పల–4, దుగుమర్రి సచివాలయాల్లో మంగళవారం 831 మందికి ధ్రువపత్రాలను జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ, సర్పంచులు మస్నీల సుప్రియ, శివలక్ష్మి అందించారు. వైస్ ఎంపీపీ వెంకటలక్ష్మమ్మ, దుగుమర్రి ఎంపీటీసీ శారదమ్మ, ఉప సర్పంచు గవ్వల శ్రీరాములు పాల్గొన్నారు.

పామిడి: కండ్లపల్లి సచివాలయంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్‌ల ఫోరమ్ మండలాధ్యక్షుడు మూలి నాగేశ్వర్‌రెడ్డి, మండల స్పెషలాఫీసర్ అప్పాజీ, తహసీల్దార్ ఆర్‌వీ సునిత బాయి, ఎంపీడీఓ డీ ప్రభాకర్‌నాయక్ పాల్గొన్నారు.

ప్రజల ముంగిటకే సంక్షేమ పథకాలు



జంగంపల్లిలో సంక్షేమ లబ్ధిని తెలియజేస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



రజాపురంలో సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

గుత్తి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం ప్రజల ముంగిటకే సంక్షేమ పథకాలను అందిస్తోందని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రజాపురం, మార్నేపల్లి, చెర్లోపల్లిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఇంటి వద్దకూ వెళ్లి గత నాలుగేళ్లలో ప్రజలకు అందిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం జగన్ సచివాలయ, వలంటీర్ వ్యవస్థలను ప్రారంభించి ప్రజల దగ్గరికే ప్రభుత్వ పథకాలను అందిస్తున్నారన్నారు. అయితే మదమెక్కిన పవన్‌కళ్యాణ్ వలంటీర్ల పట్ల అనుచితంగా వ్యాఖ్యలు చేశారన్నారు. కోవిడ్ విపత్కర సమయంలో అయిన వారే దగ్గరికి రావడానికి భయపడిన సమయంలో వలంటీర్లు ప్రాణాలను తెగించి ప్రజలకు సేవలు అందించారన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. మునిసిపల్ వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి, ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి, సర్పంచ్‌లు అప్పా వెంకటేష్, తపిల విజయలక్ష్మి, మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ సునీలాయాదవ్, స్థానిక నాయకులు హాజీమలంగ్‌బాబా, వెంకటేష్, మదనకామరాజు, సోమశేఖర్, మెకానిక్ రాము, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్లు ఫరూక్, వరదరాజులు, వాల్మీకి శివ, రమణ, నరేష్, నాయకులు క్రషర్ మధు, ప్రవీణ్, గురుప్రసాద్ యాదవ్, సచివాలయ రూరల్ కన్వీనర్ సుభాష్‌రెడ్డి, ఈఓఆర్డీ శివాజీరెడ్డి పాల్గొన్నారు.

గడపగడపకూ సంక్షేమం:

– ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

యల్లనూరు: గడప గడపకూ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. మంగళవారం జంగంపల్లి, వెంకటాద్రిపల్లి, యల్లనూరు మైన్‌బజార్ గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే జగనన్న చెప్పిన ప్రతి ఒక్కటి అమలు చేశారన్నారు. మహిళాభివృద్ధికి పెద్దపీట వేసి ఆసరా విడుదల చేశారన్నారు. రాష్ట్రంలో జరిగే అభివృద్ధిని చూసి ఓర్వలేక కొందరు ప్రభుత్వంపై బురదజల్లుతున్నారన్నారు. ఆయా గ్రామాల్లో నాలుగేళ్లలో జరిగిన అభివృద్ధి, ప్రజలు లబ్ధిపొందిన విషయంపై ఎమ్మెల్యే నేరుగా ప్రజలు, మహిళలతో మాట్లాడారు. ఎంపీడీఓ వీరరాజు, ఏఓ రామకృష్ణుడు, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి, జెడ్పీటీసీ భోగతి విజయప్రతాప్‌రెడ్డి, ఉప సర్పంచు సంజన్న, సర్పంచ్ రామాంజులరెడ్డి, నాయకులు కల్లూరు ప్రతాప్‌రెడ్డి, రామాంజినేయరెడ్డి, అల్లిపీరా, శంకర్‌నాయుడు, రంగయ్యనాయుడు, రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇరువర్గాల ఘర్షణ

- పలువురికి గాయాలు

తాడిపత్రి: తాడిపత్రి రూరల్ పరిధిలోని పంచాయతీ కార్యాలయం దగ్గర మంగళవారం రాత్రి ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘటనలో పలువురికి గాయాలయ్యాయి. వివరాల్లోకెళితే... కొందరు టీడీపీ నాయకులు గన్నెవారిపల్లి పంచాయతీ –1 వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ రవికుమార్‌తో పాటు అతని స్నేహితులపై దాడి చేశారు. ఈ దాడిలో మూగగాయాలు అయిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు చికిత్స నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి వెళ్లారు. విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున ప్రభుత్వాస్పత్రికి చేరుకుని మరోసారి దాడి చేశారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు కూడా ప్రతిదాడికి దిగారు. ఈ ఘటనలో పలువురికి గాయాలయ్యాయి. ఈ వ్యవహారంపై పట్టణ పోలీసులు విచారణ చేపట్టారు. గన్నెవారిపల్లి పంచాయతీ మాజీ సర్పంచ్ చింబిలి రమణ, సర్పంచ్ ఉమామహేశ్వర్ అక్రమంగా ప్రజల నుంచి ఇంటి పన్నులు, తదితరాలను వసూలు చేస్తూ దొంగ రసీదులు ఇస్తున్నారని, ఇదే విషయంపై విచారణ జరిపించాలని రెండు రోజుల క్రితం స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్‌కు గన్నెవారిపల్లి పంచాయతీ –1 ఎంపీటీసీ రవికుమార్ ఫిర్యాదు చేశారు. దీంతో విచారణ జరిగితే ఎక్కడ తమ అక్రమాలు బయట పడతాయోయనని కక్షతో టీడీపీ సర్పంచ్ ఉమామహేశ్వర్ తన వర్గీయులతో ఈ దాడులకు దిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై పోలీసులు విచారణ జరుపుకుతున్నారు.

విద్యార్థిని అదృశ్యం

పెద్దవడుగూరు : చిట్టూరులో దర్శిని అనే విద్యార్థిని సోమవారం ఉదయం కాలేజీకి వెళుతున్నానని చెప్పి బయటకు వెళ్లి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

నార్పల: కర్ణపుడికి, గడ్డంనాగేపల్లిలో బుధవారం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్,రాష్ట్ర ఎంఎస్‌ఎంఈ డైరెక్టర్ రఘునాథ్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి తెలిపారు.

పామిడి-కల్లూరు పెన్నానది కాజ్‌వే సిద్ధం

- ఎమ్మెల్యే వైవీఆర్, ఎంపీ రంగయ్య చొరవ
- రూ.3.15 కోట్లతో పనులు పూర్తి



పామిడి కల్లూరు మధ్యన పెన్నానదిపై పూర్తయిన కాజ్ వే

పామిడి: పామిడి పెన్నానది గత ఏడాది ఆగస్టులో భారీ వర్షాలకు పరవళ్లు తొక్కింది. దీంతో కాజ్‌వే మొత్తం కోతకు గురై పూర్తిగా దెబ్బతింది. దాదాపు 10 నెలలుగా పామిడి-కల్లూరు అగ్రహారం గ్రామాల రాకపోకలు స్థంభించిపోయాయి. పాదచారులు, ద్విచక్రవాహనాలు సైతం వెళ్లలేనంతగా రోడ్డు దెబ్బతింది. సమస్యను ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి, ఎంపీ తలారి రంగయ్య గుర్తించారు. వారు సమస్యను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. తక్షణం స్పందించిన సీఎం పామిడి పెన్నానదిపై కాజ్‌వే నిర్మాణానికి రూ.3.15 కోట్లు నిధులు మంజూరు చేశారు. పనులు సకాలంలో పూర్తయ్యేలా ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. బుధవారం కాజ్ వేను ప్రారంభించడానికి ఆర్‌అండ్‌బీ అధికారులు సిద్ధం చేశారు. కాజ్ వే పనులు పూర్తి చేయించడంలో ఎంపీ, ఎమ్మెల్యేలు తీసుకున్న చొరవకు మండల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

నిర్భయ కేసు నమోదు

పెద్దవడుగూరు: మండల కేంద్రానికి చెందిన మునిస్వామిపై మంగళవారం నిర్భయ కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ శ్రీనివాసులు తెలిపారు. నిందితుడు ఇదే గ్రామానికి చెందిన ఓ వివాహితను కొన్ని రోజులుగా వేధింపులకు గురి చేస్తున్నాన్నాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

నాటుసారా తయారీకి దూరంగా ఉండండి

గుంతకల్లు రూరల్: నాటుసారా తయారీకి దూరంగా ఉండాలని డీఎస్పీ నరసింగప్ప సూచించారు. మంగళవారం సాయంత్రం రూరల్‌సీఐ ఉమా మహేశ్వరరెడ్డి, సెబ్ సీఐ మహేష్‌ల ఆధ్వర్యంలో గుండాల తండాలో నాకాబందీ నిర్వహించారు. ఈసందర్భంగా డీఎస్పీ నరసింగప్ప మాట్లాడుతూ నాటుసారా తయారు చేసినా, రవాణా చేసినా కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వృద్ధురాలి మృతి

యాడికి: కడుపు నొప్పి, కీళ్ల నొప్పులు తాళలేక ఆత్మహత్యకు యత్నించిన వృద్ధురాలు మంగళవారం రాత్రి మృతి చెందింది. కేశవరాయుని పేటకు చెందిన బెస్త లక్ష్మీదేవి(75) రెండు రోజుల క్రితం విషద్రావకం తాగింది. కుటుంబ సభ్యులు అనంతపురం ప్రభుత్వాస్పత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించడంతో అక్కడే మృతి చెందింది.